ప్రజాశక్తి
ఆదివారం 24 నవంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పోలీస్ స్టేషన్లలో ఎస్పి పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సబ్ డివిజన్‌లోని పోలీస్టేషన్లను శనివారం ఎస్పి జి కృష్ణకాంత్ సందర్శించారు. కందుకూరు డిఎస్పి ఆఫీస్, కందుకూరు టౌన్, రూరల్, ఉలవపాడు, వలేటివారిపాలెం పోలీస్టేషన్లను ఎస్పి జి. కష్ణకాంత్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. కందుకూరు సబ్ డివిజన్ ఆఫీసు, కందుకూరు టౌన్, రూరల్, ఉలవపాడు స్టేషన్ ల పరిధిలోని గ్రేవ్ కేసుల రికార్డులు పరిశీలించి అధికారులకి పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్స్ మ్యాప్, చార్ట్ ను, స్టేషన్ పరిధిలో ఉన్న పరిస్థితులు, శిధిలావస్థలో ఉన్న వాహనాలను పరిశీలించి, కోర్టు అనుమతితో వేలం వేయాలని ఆదేశించారు. కేసులపై అలసత్వం వహించకుండా దర్యాప్తు వేగవంతం చేయా లన్నారు. ఎస్పి కృష్ణకాంత్ తోపాటు ఎస్‌బి డిఎస్పి శ్రీనివాస రావు, పాల్గొన్నారు.

పాలనలో రాజకీయాలు చేయొద్దు

అభివృద్ధే అజెండా కావాలి - స్థానిక ప్రతినిధులకు మంత్రి 'ఆనం' చురక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందని, పాలనలో రాజకీయాలు చేయకుండా, అభివృద్ధే అజెండాగా సాగాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చురక అంటించారు. శనివారం జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన నూతన జెడ్‌పి సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, జెడ్‌పిటిసి, ఎంపిపి, ఎంఎల్‌ఎలకు గౌరవం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి తప్ప రాజకీయాలు చేయడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయని, నిధులు కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రభుత్వానికి సహకరించాలని, పాలనలో భాగస్వా మ్యులు కావాలన్నారు. ప్రభుత్వాలు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. శాశ్వత పనులు చేసి, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లా లన్నారు. ప్రజలు గుర్తుపెట్టుకునేలా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు వైసిపి ప్రజా ప్రతినిధులు హాజరుకావడం లేదని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. మండలాల్లో జరిగే సమావేశాలకు అధికారులు హాజరుకావడం లేదని, కనీసం సమాచారం ఇవ్వడం లేదని జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. మండలాల్లోనూ అధికారుల సమాచారం ఇవ్వడం లేదని సభ్యులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా వ్యాపితంగా అన్ని మండల సమావేశానికి అధికారులు తప్పక హాజరుకావాలని ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఎవరైనా హాజరుకాకపోతే చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యాపితగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పనిచేయాలన్నారు. దీనిని బాగా అమలు చేస్తే ప్రజలకు అవగాహన వస్తుందన్నారు. మరింత మంది ముందుకు వస్తారనన్నారు. ప్రతి ఇంటిలో సౌరవిద్యుత్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే, వారి అవసరాలకే కాకుండా మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి ఆదాయం పొందే మార్గం ఉందన్నారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కలిగించేందుకు మండల స్థాయిలో కార్యశాల (వర్క్‌షాప్)లను ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా నిర్మించే ప్రతి ఇంటి మౌలిక వసతుల్లో భాగంగా సౌర విద్యుత్ ప్యానల్ ఏర్పాటును భాగం చేసేలా ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా రాబోయే వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ఇప్పటినుంచే చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు వారి సమస్యలను ఎలుగెత్తి చాటి పరిష్కారం పొందే అపూర్వ అవకాశం జెడ్‌పి సర్వసభ్య సమావేశమన్నారు.దానిని ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామీణ భారతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసాను సద్వినియోగం చేసుకుని ఇంటింటికి కుళాయి ద్వారా తాగునీటిని అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు రాజకీయాలకతీతంగా కలసి రావాలని కోరారు. అభివృద్ధికి రాజకీయాలు ఆటంకం కాకూడదని, అందరి భాగస్వామ్యంతో జిల్లా ను అభివృద్ధి చేసుకుందామన్నారు. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మండల సర్వ సభ్య సమావేశాలకు వివిధ శాఖల మండల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని లేనిచో క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎంఎల్‌సిలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మేరిగ మురళి, ఎంఎల్‌ఎలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, కురుగొండ్ల రామకృష్ణ కలెక్టర్ ఒ. ఆనంద్, జెడ్‌పి సిఇఒ పాల్గొన్నారు.

జెడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

కార్పొరేషన్ అధికారులకు స్థాన చలనం

ప్రజాశక్తి -నెల్లూరు

నగరపాలక సంస్థలో పరిపాలన సౌలభ్యం కోసం రెవెన్యూ విభాగంలోని రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు బదిలీ చేస్తూ ఉత్తర్వులను కమిషనర్ సూర్యతేజ శనివారం జారీ చేశారు. ఆర్.ఓ లుగా ఉన్న ఎస్.ఎ సమద్, వి. రాజేశ్వరిలను హెల్త్ సెక్షన్ శానిటరీ సూపర్వైజర్ లుగా బదిలీ చేశారు. మరో ఆర్.ఓ. పి. శ్రీనివాసులును రెవెన్యూ విభాగం సూపరి ంటెం డెంట్ గా బదిలీ చేశారు. మేనేజర్ గా బాధ్య తలు నిర్వహిస్తున్న హెచ్. ఇనా యతుల్లా కు అదనంగా రెవెన్యూ అధికారిగా నియమించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వి పద్మావతిని ఇంజనీరింగ్ విభాగానికి సూపరింటెం డెంట్‌గా బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్. కష్ణంరాజు, కె.కపాకర్ రావు, ఐ.చిన్న బాబులను హెల్త్ సెక్షన్ లోని శానిటరీ ఇన్స్పెక్టర్ లుగా బదిలీ చేశారు. ఇంకా పలువురు అధికారులను బదిలీ చేశారు.

కమిషనర్ సూర్యతేజ

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఫైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఊరి బయట నివసిస్తున్న పేదలకు ఆహారం పంపిణీ చేశారు. గత నాలుగేళ్ల కాలం నుంచి ఊరి బయట నివసిస్తున్న పేదలకు అనేక రకాలుగా సేవల ందిస్తున్నట్లు తెలిపారు. సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాల్లో ఫైన్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీం ,వెంకటేశ్వర్లు, నారాయణ, బాబు పాల్గొన్నారు.

రామాయపట్నం వద్దనే

చమురు శుద్ధి కర్మాగారం..

త్వరలో వెలువడనున్న అధికారిక ప్రకటన

ప్రజాశక్తి-కందుకూరు

రామాయపట్నం వద్ద చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటు పై త్వరలో అధికారిక ప్రకటన రానుందని తెలిసింది. ఈ నెల 29న రాష్ట్రానికి రానున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నోట అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. అనకాపల్లి జిల్లాలోని పూడి మడత వద్ద గ్రీన్‌ఎనర్జీ హబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్నారు.ఆఆ సమయంలోనే రామా యపట్నం వద్ద భారత పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీ చమురు శుద్ధి కర్మాగారం నిర్మాణానికి సంబంధించిన ప్రకటన చేసే అవకాశముందని విశ్వసనీయంగా తెలిసింది. సుమారు రూ. 60 వేల కోట్ల వ్యయంతో రామాయపట్నం వద్ద చమురు శుద్ధి కర్మాగారంతో పాటు పెట్రో కెమికల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భారత పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ కర్మాగార నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు స్థలాలను సూచించింది. జిల్లాలోని రామా యపట్నం, శ్రీకాకుళం జిల్లాలోని మూలాపేటలతో పాటు మచిలీపట్నంలను కర్మాగార నిర్మాణానికి చంద్రబాబు ప్రభుత్వం భారత పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీకి సూచించింది. జూన్ 11న కలిసిన కంపెనీ ప్రతినిధులకు చంద్రబాబు నాయుడు ఈ సూచన చేశారు. ఆ తర్వాత భారత పెట్రోలియం కంపెనీ మూడు స్థలాల్లోనూ సర్వే జరిపింది. అధ్యయనం తర్వాత నిర్మాణానికి రామా యపట్నం అనువైన స్థలమని కంపెనీ భావించింది. నిర్మాణంలో ఉన్న రామాయపట్నం ఓడరేవులో ఒక బెర్తును భారత పెట్రోలియం కంపెనీ తన ఎగుమతులు, దిగుమతులకు తీసుకోనుందని తెలిసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నాటి 2014 చట్టంలోనే విభజిత ఆంధ్రప్రదేశ్‌లో చమురు శుద్ధికర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ గానీ హిందూస్తాన్ ఆయిల్ కార్పొరేషన్ గానీ మన రాష్ట్రంలో చమురు శుద్ధి కర్మాగార నిర్మాణానికి ఆరు నెలల్లోనే ఎంపిక చేయాలని 2014 నాటి చట్టంలో నిర్దేశించారు. 10ఏళ్ల లోగా చమురుశుద్ధి కర్మాగారాన్ని నిర్మించాలని ఆ ఆ చట్టం స్పష్టం చేసింది. ఇప్పుడు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ,హిందుస్థాన్ ఆయిల్ కార్పొరేషన్‌కి బదులు భారత పెట్రోలియం కంపెనీ చమురు శుద్ధి కర్మాగార నిర్మాణానికి ముందుకు వచ్చింది. ఈ మూడు కంపెనీలు కేంద్ర ప్రభుత్వ రంగంలోని సంస్థలుగా ఉన్నాయి.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డిఎస్‌పి

వైభవంగా 'బిఆర్ ఆక్స్‌ఫర్డ్' ఫెస్టివల్

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణం మాచవరంలోని బార్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమి, జూనియర్ కాలేజ్ ఎంసెట్ క్యాంపస్‌లో శనివారం కాలేజ్ ఫెస్టివల్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా కందుకూరు డి.ఎస్.పి సుబ్రహ్మణ్యం పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ప్రముఖ టీవీ షో జబర్దస్త్ లో పేరు ప్రఖ్యాతలు పొందిన గడ్డం నవీన్, వినోద్ పాల్గొని వారి స్క్రిప్టులతో అలరించారుబి. ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం ఎంతో అవస రమన్నారు. ఆక్స్‌ఫర్డ్ విధ్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ షావుల్ హమీద్, ఇర్ఫాన్,కనిగిరి కాలేజ్ బ్రాంచ్ డైరెక్టర్ .రాంబాబు,కనిగిరి స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, కందుకూరు స్కూల్ బ్రాంచ్ డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ నజీర్,మల్లికార్జున ఉన్నారు.

మాట్లాడుతున్న వైసిపి మహిళా నాయకులు

మహిళలకు క్షమాపణలు చెప్పాలి

ప్రజాశక్తి -కందుకూరు

శాసన మండలి సమావేశాల్లో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ బిసి సంక్షేమ,చేనేత శాఖా మంత్రి సవిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆమె మహిళలకు క్షమాపణలు చెప్పాలని కందుకూరు వైసిపి మహిళా విభాగం సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. శాసనమండలి సాక్షిగా మహిళలను చులకనగా మాట్లాడటం ఓ మహిళా మంత్రిగా సవితకు భావ్యం కాదన్నారు. వైసిపి మహిళా విభాగం సీనియర్ నాయకురాలు తలారి ప్రసన్న కుమారి, మాజీ కౌన్సిలర్ షేక్ కరీమునిషా, జె సి ఎస్ కన్వీనర్ దేవరకొండ ఆదిలక్ష్మి, వైసీపీ నాయకురాలు తన్నీరు ధరణి ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో రాష్ట్ర స్థాయిలలో నిర్వహించిన పోటీల్లో కందుకూరు సిద్ధార్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు కందుకూరు మంచి ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ జి రామారావు తెలిపారు. విజేతలకు బహుమతులు బహుమతులు అందజేశారు. విజేతలకు కరస్పాండెంట్ జి రామారావు , ప్రధానోపాధ్యాయులు హరిబాబు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నేడు మాలల మహా గర్జన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ మాలల మహా గర్జన సభ నేడు కందుకూరులో జరగనుందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజల నమ్మకం నిలబెట్టాలి

జెడిపిలో ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పనులు చేసి, కూటమి ప్రభుత్వం పేరు తెచ్చుకోవాలని ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎలు కోరారు. జెడ్‌పి సమావేశంలో పలువులు తమ వాణి వినిపించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని కొమ్మరపూడి గ్రామంలో మంజూరైన ఎత్తిపోతల పథకాలను కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా నిలిపారని నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. కొమ్మరపూడి గ్రామంలో ఎత్తిపోతల పథకాలు చాలా అవసరమని అలాంటి పనులను కాంట్రాక్టర్లు నిలుపదల చేశారని వారిని బ్లాక్ లిస్టులో పెట్టి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేపట్టాలని కోరారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం అల్లూరు గ్రామంలో తాగునీటి పథకాలు మరమ్మతుల గురై అక్కడి ప్రజలు ఎర్రటి నీళ్లను తాగుతున్నారన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. నియోజకవర్గంలో తాగునీటి పథకాలు శిథిలావస్థకు చేరాయని అవి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని అక్కడ పిల్లలు ఆడుకుంటూ ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉందని వాటిని తొలగించాలని కోరారు. ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించడానికి సోమశిల నీరు వస్తే గాని పరిష్కారం కాదన్నారు. ఎంఎల్‌సి పి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో 80 అడుగుల రోడ్డు,కెనాల్ రివిట్మెంట్, వాకింగ్ ట్రాక్.. బ్యూటిఫికేషన్ పనులు చేపట్టారని తెలిపారు. రివిట్ మెంట్ వర్క్, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు ఇంకా పెండింగ్ దశలో ఉన్నాయని రివిట్మెంట్ పెండింగ్ పనులను ఇరిగేషన్ అధికారులు ఎప్పుడులో పూర్తి చేస్తారో తెలియ జేయాలని కోరారు. వాకింగ్ ట్రాక్, బ్యూటిఫికేషన్ అభివృద్ధి చేసే ..పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలియజ ేయాలని తెలిపారు.వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరిగిన ప్రాంతం ఇరిగేషన్ పరిధిలోనిదే కదా అన్న విషయం పై అధికారులు వివరణ ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా అభివద్ధి లో భాగంగా జాఫర్ సాహెబ్ కెనాల్ రివిట్ మెంట్ వాల్ పక్కన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో.. 200 బంకులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నా రన్నారు. బంకులు ఏర్పాటుతో ఈ ప్రాంతం లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుం దన్నారు. వాకింగ్ ట్రాక్ పెండింగ్ పనులు పక్కన పెట్టి బంకులు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం పెద్ద ఎత్తున ఆక్రమణలకు గురవడమే కాకుండా.. అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు తమ సమస్యలు వివరించారు. 21 నెలల నుంచి తమకు గౌరవ వేతనం ఇవ్వలేదని సభ్యులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ శ్రీధర్‌రెడ్డి

మాట్లాడుతున్న కావలి ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి

మాట్లాడుతున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలను వ్యతిరేకించాలి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు :స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలను వ్యతిరేకించాలని సిపిఎం, ఇతర వామపక్షాలు చేసే విద్యుత్ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బాలాజీ నగర్ లోని సిపిఎం నగర కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు మాట్లాడారు. విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తుందన్నారు. విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రయివేటీకరణ చేసేందుకు యత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే గత ప్రభుత్వం తలపెట్టిన ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగింపు చర్యలనుఈ ప్రభుత్వం వేగవంతం చేస్తుందన్నారు. అదానీ కంపెనీకి చెందిన సిమ్ కార్డ్ అమర్చినటువంటి ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ప్రతి ఇంటిలో పాత మీటర్ స్థానంలో బిగించేందుకు చర్యలు ప్రారంభించారన్నారు. దీనివల్ల విద్యుత్ రంగం యావత్తు కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లే చర్యలు పూర్తవుతాయని తెలిపారు.ప్రభుత్వ నియంత్రణ,పర్యవేక్షణ లేకుండానే చార్జీలు భారీగా పెరిగిపోతాయన్నారు. అదాని కంపెనీకి చెందిన ఈ మీటర్లు ప్రజలందరూ ఉమ్మడిగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ట్రూ అప్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటరు, ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా సిపిఎం, ఇతర వామపక్షాలు మరో విద్యుత్ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నాయని ప్రజలందరూ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సూర్య నారాయణ, కాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

జిఒ నెంబర్ 73 ప్రకారం

వ్యవసాయ కార్మికులకు కూలి ఇవ్వాలి : వ్య.కా.సం

ప్రజాశక్తి -నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కోసం జిఒ నెంబ ర్ 73 తెచ్చిందని, ఆ జిఒ ప్రకారం వ్యవసాయ కార్మికులు 6 గంటలు పని చేస్తే రు.480 లు అందజేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోడాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ సిపిఎం కార్యాలయం నందు పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై ముమ్మరంగా వ్యవసాయ పనులు సాగుతున్నప్పటికీ జిల్లాలోని వ్యవసా య కార్మికులకు పనులు దొరకడం లేదని దొరికిన సరైన కూలీ దొరకడం లేదన్నారు. వ్యవసాయ పనులకు యంత్రాలు రావడం, బయట పోటీ కార్మికులు బెంగాల్ ,బీహార్ నుంచి వలస కార్మికులు రావడంతో స్థానిక కూలీలు పనులు దొరక్క ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక శాఖ ఇచ్చిన జీవోని ,జిల్లా అధికారులు అలాగే ,మండల అధికారులు, గ్రామ అధికారులు గ్రామాల్లో వ్యవసాయ కూలీలను రైతులకు కూలీల పెంపు జీవోను తెలియపరచి వారికి తగిన కూలి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు మాట్లాడుతూ కూలీలు నారువేతలు కాంట్రాక్టు పద్ధతిలో 12 గంటలు పనిచేసి శ్రమను కోల్పోయిన 3000, 4000 నుంచి ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయంలో ఇతర పనులకు జీవో నెంబర్ 73 ప్రకారం గా కూలీలు ఇవ్వడం లేదన్నారు ఒక వైపున నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి ఏది తినేటట్లు లేదు ,ఏది కొనే పరిస్థితి లేదని ఏదైనా జబ్బు చేస్తే సరైన వైద్యం కూడా అదే పరిస్థితి లేదని అన్నారు. వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వా లు బడ్జెట్లో నిధులు కోత పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు ,పురుగు మందులు, విత్తనాలపై ఇవ్వవలసిన సబ్సిడీలు వెత్తేసా రని డీజిల్ పెట్రోల్ ధరలు వ్యతిరేకంగా పెంచాలని రైతుల పండించిన పంటకు మద్దతు ధర చట్టం లేదని ,గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బట్టా పెద్దబ్బయ్య ,నక్కరాధ య్య బెల్లంకొండ నాగమ్మ ,మోడీ గుంటరామచంద్రయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

మెప్మా పీడీకి వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా నాయకులు

పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలి
ఐద్వా జిల్లా కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని పొదుపు సమస్యలను పరిష్కరించాలని మహిళా సంఘం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్.మస్తాన్ బి నగర కార్యదర్శి కే పద్మ మాట్లాడుతూ నగరంలోని పొదుపు మహిళలకు ఉపాధి కల్పించాలని బ్యాంకు నుండి పొదుపు మహిళలు రుణాలు తీసుకునేటప్పుడు బ్యాంకు అధికారులు ఇన్సూరెన్స్ ఒక సభ్యురాలికి రు.2500 నుండి రు.3000 వరకు వసూలు చేస్తున్నారు. ఆ సభ్యురాలు చనిపోయిన వారి కుటుంబ సభ్యులతో వారి కుటుంబ సభ్యుల దగ్గర బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇన్సూరెన్స్ పాలసీని క్లైమ్ చేయడం లేదన్నారు. పొదుపు సభ్యులు పొదుపు మొత్తాన్ని బ్యాంకులలో జమ చేసుకున్న డబ్బులలో సభ్యులకు అంతర్గత రుణాలు తీసుకోనివ్వకుండా బ్యాంకులలో 2 లక్షల నుండి మూడు లక్షల వరకు డిపాజిట్ గా ఉండాలని కండిషన్ పెడుతున్నారన్నారు. సభ్యులకు అవసరం రీత్యా పొదుపు డబ్బుల నుండి రుణాలు కావాలంటే బ్యాంకు నుండి స్పెషల్ లోన్స్ ఇస్తాము అని చెబుతున్నారని, దీని మూలంగా పొదుపు మహిళలపై అధిక వడ్డీ భారాలు పడుతున్నాయన్నారు. స్థానికంగా పొదుపు మహిళలు అధిక శాతం నివాసం ఉన్న దగ్గర పొదుపు మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి. ఉపాధి కల్పించాలన్నారు. 53 54 డివిజన్లలో ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. స్పందించిన మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర నాయకులు ఎన్ ఆదిలక్ష్మి. ఎం భార్గవి. భాగ్యమ్మ. షబ్బీర పాల్గొన్నారు.

22 క్వింటాళ్ల బియ్యం వితరణ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధి (మాలకొండ)లో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి లింగసముద్రం మండలం, లింగసముద్రం పంచాయతీ పరిధిలోని రామకష్ణాపురం గ్రామం నుంచి 85 బస్తాలు (26 కేజీలు బస్తా) బియ్యం అందజేయడం జరిగింది. శనివారం ఈ బియ్యాన్ని వాహనంలో మాలకొండకు తీసుకువెళ్లి డిప్యూటీ కమిషనర్ కెవి.సాగర్ బాబుకి అందజేశారు. వరుసుగా మూడవ సంవత్సరం గ్రామంతో పాటు ఇతరులు నుంచి సేకరించిన బియ్యం అన్నదానానికి అందజేశారు. డిప్యూటీ కమిషనర్ కెవి సాగర్ బాబు మాట్లాడుతూ మూడేళ్ల నుంచి అన్నదాన కార్యక్రమానికి బియ్యాన్ని సేకరించి ఇవ్వడం అభినందనీయమని గ్రామస్తులకు అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ బి.వెంకటేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్నకార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కందుకూరు ఎఐటియుసి కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. సిఐటియు, ఎఐటియుసి, కార్మిక,రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కావలి : కావలి పాతఊరులోని పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలోని ఎన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో, ఎన్‌సిసి డే వారోత్సవాల సందర్భంగా శనివారం రాజీవ్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సిసి కేడేట్స్ మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మేఘనాథ్ చౌదరి ఎన్‌సిసి కేడేట్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగమైనందుకు ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని, ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కను నాటి దానిని కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ విరివిగా వాహనాల వాడకం వల్ల కాలుష్యం పెరిగిపోతుందని, ఈ విధంగా మొక్కలు నాటి పెంచడం వల్ల కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని, వర్షాలు కూడా కొద్దిగా సమృద్ధిగా కురుస్తాయని, గాలిలో ఆక్సిజన్ స్థాయిని కూడా పెంచుకోవచ్చని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, సుజాత, ఎన్‌సిసి అధికారి మస్తాన్ వలీ, ఎన్‌సిసి కేడేట్స్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు సిద్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి : అంతర్ కళాశాలల చివరి దశ క్రీడలు సాంస్కృతిక సాహిత్యం పోటీలకు మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు సిద్ధమవుతున్నట్లు అసోసియన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వ్యవశాయ కళాశాలలో రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ చదువుచున్న వ్యవసాయ విద్యార్థులు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం జిల్లాలో అగ్రికల్చర్ కాలేజ్ నైరాలో చివరి దశ ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ గేమ్స్ కల్చరల్ అండ్ లిటరరీ మీట్ 2024-25 సంవత్సరానికి జరిగే క్రికెట్, ఫుట్‌బాల్, అథ్లెటిక్ ఈవెంట్స్‌లో 25వ తేదీ నుంచి 28వరకు నాలుగు రోజులపాటు జరగబోయే ఆటలలో పాల్గొనడానికి 30మంది వ్యవసాయ విద్యార్థులతో పాటు తమ అధ్యాపక సిబ్బంది డాక్టర్ జి.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ రమణ వెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి వ్యవసాయ కళాశాల ఆవరణలో జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కార్యకలాపాల అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ, బోధన, బోధనేతర సిబ్బంది డాక్టర్ కిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన బోధన అందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీసేలా బోధన ఉండాలని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్థానిక యాదవపాలెం పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల పఠన, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పరిశీలిస్తూ విద్యార్థులకు రుచి శుచికరంగా మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన కార్యనిర్వాహకులను అభినందించారు.

జనసేనలో వైసిపి నాయకుడు చేరిక

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం, ఆముదాలదిన్నె వైసిపి నాయకుడు, పంచాయతీ మెంబర్ బలగాని కళ్యాణ్ శనివారం కావలి జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ చేతుల మీదుగా కండువా కప్పించుకుని జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ కళ్యాణ్ తమ జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీరాభిమాని అని 2019 ఎలక్షన్స్‌లో జనసేన పార్టీ కోసం కష్టబడి పనిచేసిన వ్యక్తి అని, తరువాత కొన్ని అనివార్య కారణాల వల్ల వైసిపిలో చేరి ఆముదాలదిన్నె పంచాయతీ మెంబర్‌గా గెలిచిన వ్యక్తి అన్నారు. జనసేన పార్టీ, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై ఉన్న అభిమానంతో, వారు చేసే ప్రజాసేవా కార్యక్రమాలకు ఆకర్షితులై మళ్లీ తన చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పించుకొని తన సొంత గూటికి ఆయన జనసేన పార్టీలోకి చేరారని తెలిపారు. కార్యక్రమంలో కావలి రూరల్ అధ్యక్షులు గుడిపల్లి వెంకయ్య పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నివారించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : బాల్య వివాహాలు చేసుకోవడం సాంఘిక దురాచారం అని సిడిపిఒ సౌజన్య పేర్కొన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని బోగోలు మండలం ముంగమూరు పంచాయతీ అంగన్‌వాడీ-1 కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సౌజన్య మాట్లాడుతూ బాల్య వివాహం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎంపిఎస్ కె.లలితమ్మ, సూపర్‌వైజర్ కోటేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : శివారు ప్రాంతమైన శివరామసుబ్బయ్య కాలనీలోని నిరుపేదలకు హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒకటవ పట్టణ ఎస్.ఐ. షేక్.జమాల్ వలీ విచ్చేసి వారి చేతుల మీదుగా అందించి వారు మాట్లాడుతూ హ్యాపీ సేవాసంస్థ సంఘసేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ తల్లి చేయూతలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అందులో ఈ చలికాలం దుప్పట్లు ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని హ్యాపీ సేవాసంస్థ ద్వారా పేదలకు సేవలు చేయడం బాగున్నాయని కొనియాడారు. హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా మాట్లాడుతూ హ్యాపీ సేవాసంస్థ తెలియజేస్తూ ప్రభుత్వ ఎప్పుడు పేదలకు ఏదోక రకంగా సాయం అందించేందుకు ముందడుగు ఉంటామన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండయ్య, హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా, హ్యాపీ సేవాసంస్థ ఉపాధ్యక్షులు దేవకొండ.విజయ్, దాత, హ్యాపీ సేవాసంస్థ సంఘసేవాలు చేయూత.ప్రభుత్వ సభ్యులు షేక్.చాన్‌బాషా, చేవూరు. విజయమ్మ, కె.కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా..

- వలస కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి-కొవూరు : భార్య బిడ్డలకు పట్టెడు ముద్ద పెట్టేందుకు పొట్టకూటికోసం కోవూరుకి వలస వచ్చిన కార్మికుడు ప్రమాదవశాత్తు మతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తూరు డొంక వద్ద శనివారం చోటు చేసుకుంది పోలీసుల కథనం మేరకు.. ఉత్తరప్రదేశ్ లోని రాయబరేలి సమీపంలో పిల్లిభి ప్రాంతానికి చెందిన ఖుశీన సర్దార్(30)తోపాటు దాదాపు 20 మంది నాట్లు వేసేందుకు కూలీలుగా వచ్చారు. వారంతా నాట్లువేసేందుకు ట్రాక్టర్‌లో పొలంలోకి వెళ్తున్నారు. అదేసమయంలో ఎదురుగా ఆటో ఒక్కసారిగా రావడంతో ట్రాక్టర్ ని పక్కకుల్గా కాలువలోకి దింపేశారు. ఆ ప్రమాదంలో ఖుశీన సర్దార్ అక్కడికక్కడే మతిచెందాడు. ట్రాక్టర్‌లో మరో 15మంది వరకు కూలీలున్నారు వారిలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ట్రాక్టర్ కాలువలో బోల్తా పడటంతో ఇంటి అటుపోటులో ఉన్నారని, ట్రాక్టర్ లోని వారికి పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని సహచర కూలీలు చెబుతున్నారు. ట్రాక్టర్ వెళ్తున్న ఇరుకు రోడ్డు కావడంతో ఇప్రమాదం జరిగిందని రైతులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న సిపిఐ సుధాకర్ రెడ్డి, ఎసై రంగనాథ్ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదానికి గలకారణాలు అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి-బిట్రగుంట : కార్తీక మాసం శుభ సందర్భంగా బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప భక్త సమాజానికి అన్నసంతర్పణ కార్యక్రమం ప్రత్యేక పూజా కార్యక్రమాలను టిడిపి నాయకులు, గురుస్వామి, లేళ్లపల్లి వెంకట కిషోర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకట కిషోర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని శివాలయంలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో అయ్యప్పస్వామి పడి పూజలు ఘనంగా జరుపుకొని నిర్వహించారు. అరటి బోదలతో 18మెట్లను చేసి పలురకాల పుష్పాలతో అలంకరించారు. శ్రీ సాంబశివ బాటిలుల ట్రస్ట్ చైర్మన్ నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి అయ్యప్ప సేవాసమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం స్వామి వారి అభిషేకాలు స్వామి వారి అలంకరణ పూజా కార్యక్రమాలు భజనలు, భక్తుల నృత్యాలు మధ్య భక్తి స్వరంతో మార్మోగింది. అయ్యప్ప స్వాములు సుమారు 700మంది స్వాములు రావడం జరిగింది. ఆలయ అర్చకుల మేళ్లచెరువు శివకుమార్ శర్మ నేతృత్వంలో పూజా ప్రాంగణం వద్ద 108 కలశాలను ఏర్పాటు చేసి పాలు శుద్ధ జలాలతో నింపారు. భక్తులకు సాంబశివ బాటిలుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.

ధర్నా జయప్రదానికి పిలుపు

కరపత్రాలను పంచుతున్న నాయకులు

ప్రజాశక్తి-కోవూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 26వ తేదీన చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పాటూరులో వ్యకాస నాయకులు కరపత్రాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళనలో భాగంగా నెల్లూరు గాంధీబొమ్మ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలి రూ.600 పెంచి 200 రోజులు పని కల్పించాలని, ప్రీ పెయిడ్ మీటర్లు వ్యతిరేకించాలని, ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని, కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించాలని, పోర్టును కబంధహస్తాల నుండి బయటకు తేవాలని తదితర డిమాండ్ల సాధన కోసం కార్మికులు ఖర్చుకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, బుజ్జియ్య, పెద్దబ్బయ్య, విజయ్ కుమార్, సురేష్, రమేష్, జానకిరామ్, శివ, చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతుల ఉపశమన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించేలా చట్టం చేయాలని ఏపి రైతుసంఘం మండల నాయకులు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, కర్షక, ప్రజా, వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. అందుకు నిరసనగా శనివారం మండల కేంద్రమైన జలదంకి బస్‌స్టాండ్ సెంటర్లో సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 26వ తేదీన కావలిలో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మోడీ ప్రభుత్వం నిర్వాకం వల్ల గిట్టుబాటు ధర లేక రైతులు, నిత్యవసర ధరలు పెరగడం వల్ల కార్మిక కర్షకులు ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధర ప్రకటించి తీరాలని డిమాండ్ చేశారు. అయితే మోడీ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తుందని వాపోయారు. రైతులను పేదలను దారి వదిలేసి పారిశ్రామికవేత్తలను నెత్తిన పెట్టుకుంటుందని ఆరోపించారు. అందుకు నిదర్శనంగా పారిశ్రామిక వేత్తలకు రూ.14 లక్షల 66వేల కోట్లను మాఫీ చేసిందని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకం గా ఏపి రైతుసంఘం తలపెట్టిన నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై తమ నిరసనను తెలియ జేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, మండల రైతుసంఘం నాయకులు రావి మాల్యాద్రి, వ్యకాసం కావలి మండల కార్యదర్శి రాధాకృష్ణయ్య, వ్యకాసం గ్రామ కార్యదర్శి ఎం.ఆంథోనీబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కూటమి ప్రభుత్వంలో మహిళల మానప్రాణాలకు రక్షణ కరువైందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి విమర్శించారు. మహా ధర్నాను పురస్కరించుకొని శనివారం మండలంలోని వరిగొండ పంచాయతీ రావూరువారి కండ్రిగ గ్రామంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ప్రదర్శన నిర్వహించే ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, మండల కమిటీ సభ్యులు మాచర్ల రాధయ్య మాట్లాడారు. సిపిఎం, సిఐటియు, ఐద్వా ప్రతినిధులు పాల్గొన్నారు.

జిఒ73ను అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి

నారు వేతలలో కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన కూలీ జిఒ నెంబర్ 73ను అమలు చేయాలని, నారువేతలకు ఎకరానికి రూ.7వేలు మగతా ఇవ్వాలని కార్మిక శాఖ ఇచ్చిన కనీస కూలీ జి.ఒ. ప్రకారం కూలీ ఇవ్వాలని వ్యకాసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్ళూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వి.శివరామ సుబ్బయ్య భవన్ (సిపిఎం కార్యాలయం)లో వ్యకాసం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. కానీ కూలీలకు సరిపడా పనులు దొరకడం లేదన్నారు. ఇప్పటికీ గ్రామాలలో కూలీలకు రూ.200 నుంచి రూ.250 ఇస్తున్నారన్నారు. కొన్ని గ్రామాలలో మాత్రం రూ.300 ఇస్తున్నారన్నారు. వ్యవసాయంలో ఇతర పనులకు మగవారితో పాటు సమానంగా పని చేసిన ఆడవారికీ మాత్రం సమానంగా కూలీ ఇవ్వడం లేదన్నారు. కావున రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికులు కలిసి ఐక్యమై, ఒకరికొకరు తోడుగా పోరాడాలన్నారు. జి.ఒ. 73ను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులు పోరాడి కనీస కూలీ రేట్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు మారుపూడి రాధాకృష్ణయ్య, పి.సవ్యసాచి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రామా నాయుడుపల్లిలో సిసిరోడ్ల నిర్మాణ పనులను శనివారం టిడిపి నాయకులు పరిమి గోవింద య్య, వెంకటరత్నం ప్రారంభించారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిసి రోడ్లు మంజూరు చేసిందన్నారు. పనులు సకాలంలో నాణ్యతతో చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ ం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేయగా పనులు ప్రారంభిం చామని తెలిపారు. గ్రామాల్లో వర్షాకాలం ఇంటి నుండి బయటకు రావాలంటేనే తీవ్ర ఇబ్బందులు పడే వారమని సిసిరోడ్ల నిర్మాణంతో సమస్యలు తీరాయని గ్రామస్తులు తెలిపారు.

సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

నేతాజీ ఎంఎస్ఆర్ హైస్కూల్లో

బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

నెల్లూరు నగరం పురమందిరంలో విద్యారత్న అవార్డు గ్రహీత ఎంవి నేతాజీ సుబ్బారెడ్డిరి ఆధ్వర్యంలో నేతాజీ ఎంఎస్ఆర్ పైలెట్ హైస్కూల్లో నేతాజీ జయంతి వేడుకలు బాలల దినోత్సవం పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రెండో విడతగా ఉదయం, మధ్యాహ్నం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా అపస్మా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు నేలమాతల శ్రీధర్, గౌరవ అధ్యక్షులు కే రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ ఎన్ కష్ణారావు, వర్కర్స్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ 2022 బలరామయ్య నాయుడు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన విజయవాడ వరద బాధితులకు పాఠశాల విద్యార్థులు పాఠశాల యాజమాన్యం సుమారు రూ. 4 లక్షలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశాఉ. ఎక్కువ మొత్తము సేకరించిన విద్యార్థులకు ప్రోత్సహిస్తూ మేడల్స్ , సర్టిఫికెట్లు, మోమొంటోలను అందజేశారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అపస్మా నెల్లూరు నగర అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి నగర్ కార్యదర్శి రమేష్, నగర ట్రెజరర్ అభిషేక్ రెడ్డి, సీనియర్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి డైరెక్టర్ డా.సుబ్రమ్, డా. అలేఖ్య రెడ్డి పాల్గొన్నారు.2024 ఏప్రిల్ లో జరిగిన పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన నేతాజీ పాఠశాల విద్యార్థులకు మెమొంటోలు, నగదు బహుమతులతో ముఖ్య అతిథులు వారిని ఘనంగా సత్కరించారు. ప్రథమ బహుమతిగా షేక్ సాయి కిరణ్ 595 మార్కులు సాధిం చినందుకు 50 వేల రూపాయల చెక్కును అందించారు. స్కూలు సిబ్బంది ప్రిన్సిపాల్ జి.వి.ఎస్.సుధ, వైస్ ప్రిన్సిపాల్ కె.స్పందన పాఠశాల హెడ్మాస్టర్ ఎస్.వి.ఎల్. నరసింహారావు, అకాడమీ కోఆర్డినేటర్ ఎం.రమాదేవి, ఆర్.చెంచయ్య పాల్గొన్నారు.

వైసిపిలో అసంతృప్తి సెగలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అసలే వైసిపి పార్టీకి కోవూరు నియోజకవర్గంలో గడ్డుకాలం నడుస్తుంది. దానికి తోడు నేతల మధ్య సఖ్యత పోసకడం లేదు. దాంతో నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ఇందుకూరు పేట మండలం వైసిపి అధ్యక్షులు పదవి వ్యవహారంపై కొంతమంది నేతలు భగ్గుమంటున్నారు. ఈసారి కూడా ఆ వ్యక్తికే మండల అధ్యక్షులు పదవి ఇవ్వాలని జరుగు తున్న ప్రయత్నంపై నేతల్లో అసంతృప్తి వ్యక్తం అవుతు న్నాయి. ఒకే వ్యక్తికి ఇన్ని పదవులు ఇవ్వడం ఏమిటని పెదవి విరుస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ఇందుకూరు పేట మండలం వైసిపి మండల అధ్యక్షులుగా మావు లూరు శ్రీనివాసులురెడ్డి బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. అయితే మండల అధ్యక్షులు పదవిని మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మళ్లీ శ్రీనివాసులురెడ్డికి ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయి. దాంతో ఇందుకూరుపేట మండలానికి చెందిన ఒక సీనియర్ నేత ఆగ్రహం వ్యక్త పరుస్తున్నారు. పార్టీ స్థాపించిన ప్పటి నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న తనను పట్టించుకోకపోవడంపై పార్టీపై మాజీ ఎంఎల్ఎ ప్రసన్న కుమార్ రెడ్డిపై అసహనం వ్యక్త పరుస్తు న్నారు. మండల అధ్యక్షు లు పదవి మళ్లీ శ్రీనివాసులు రెడ్డికి కట్టబెడితే తాను పార్టీలో నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని, ఇప్పటికే పార్టీ మండలంలో నీరుగారిందని మళ్లీ ఆ వ్యక్తికే పదవి కట్టబెడితే పూర్తిగా పతనం అయిపోతుందని సన్నిహితు లతో సదరు సీనియర్ నేత చర్చించారు. ఇందుకూరు పేట, కొత్తూరు, చింతోపు వంటి గ్రామాల్లో ఆ నేత ఓట్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వైసిపి పార్టీ ఇప్పటికే మండలంలో రోజురోజుకు నీరుగారి పోతుంది. ఆ పార్టీ వ్యక్తులే టిడిపి కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఈ అంతర్గత పోరుతో ఉన్న కేడర్ కూడా కనుమరుగు అయిపోవడం ఖాయమని కార్యకర్తలు చర్చించుకుంటు న్నారు. మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఈ సమస్యను సమర్థవంతంగా ఎలా పరిష్కరిస్తారని పార్టీ కార్యకర్తలు వేచి చూస్తున్నారు.

'తాళ్లూరు'కి ఆనం నివాళులు

ప్రజాశక్తి-దగదర్తి

నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మాజీ చైర్మన్ తాళ్లూరు రమణయ్య నాయుడుకు దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఒంగోలు ఎంఎల్ఎ దామచర్ల జనార్ధన్, కనిగిరి ఎంఎల్ఎ ఉగ్ర నరసింహ రెడ్డి శనివారం నివాళులర్పించారు. దగదర్తిలోని వారి నివాసానికి చేరుకొని రమణయ్య నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అల్లం హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి మండలం చెన్నూరు వద్ద కావలి కాలువ పూడికతీత పనులను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ 5 సంవత్సరాల వైసిపి పాలనలో కావలి కాలువలో తట్ట మట్టి ఎత్తలేదని విమర్శించారు. 900 క్యూసెక్కుల నీటి లభ్యత ఉండాల్సిన కావలి కాలువలో 500 క్యూసెక్కులు కూడా ఆయకట్టుకు అందడం లేదన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికే రూ.3కోట్ల 84లక్షల నిధులతో పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. చిట్టచివరి ఆయకట్టు వరకు నీరందించడమే తమ లక్ష్యమన్నారు. రైతులు నిర్భయంగా పంటలు పండించండని, సిఎంఆర్ ద్వారా కొనుగోలు కేంద్రాలతో గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపారు. సంవత్సరం రోజుల్లో డిఎం, డిఆర్ ఛానల్ ద్వారా నీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ఆర్మూరులో విరువూరు వాసి మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు

బతుకుదెరువు కోసం తెలంగాణా రాష్ట్రంలోని ఆర్మూర్‌లో పని కోసం వెళ్లిన విరువూరు గ్రామానికి చెందిన తిరుపతయ్య (50) గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. వివరాల మేరకు.. మండలంలోని విరువూరు గ్రామానికి చెందిన బత్తుల తిరుపతయ్య (50) బతుకుతెరువు నిమిత్తం తెలంగాణా రాష్ట్రంలోని ఆర్మూర్ జిల్లాకు వెళ్లి కొన్నేళ్లుగా భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్నారు. అకస్మాత్తుగా శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. మృతుడిని స్వగ్రామమైన విరువూరుకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి

ముసునూరు అట్టల ఫ్యాక్టరీ నివాసి ముప్పారపు శాంతకుమార్ (35) జగనన్న కాలనీలో శుక్రవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ముసునూరు ప్రాంతానికి చెందిన శాంతకుమార్, అదే ప్రాంతానికి చెందిన రత్నకుమారితో కలిసి సమీపంలో ఉన్న జగనన్న లే అవుట్‌లోకి మాట్లాడుకునేందుకు వెళ్లారన్నారు. సాయంత్రం అనుమాన్నాస్పద స్థితిలో మృతి చెందాడు. రత్నకుమారి ఫిర్యాదుమేరకు రూరల్ సి.ఐ. రాజేశ్వరరావు సంఘటనా స్థలానికి వెళ్లి, విచారణ చేపట్టారు. డిఎస్‌పి శ్రీధర్ వచ్చి పరిశీలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేద మహిళకు జీవనోపాధి కల్పన

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు, ప్రస్తుతం గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న మార్తూరి పరమేశ్వరీ తల్లిదండ్రులైన మార్తూరి. మాలకొండ య్య - సరోజనమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా జంగాల కాలనీలోని నేలపనేని.అంకమ్మ అనే నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం దుస్తుల వ్యాపారం పెట్టించారు. అనంతరం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ ద్వారా చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేసి విద్యార్థులందరితో కలిసి సంతోషంగా భోజనం తిన్నారు. కార్యక్రమంలో దాత ఎ.ఎస్.ఐ. మార్తూరి. పరమేశ్వరి, వారి అక్క పద్మ, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాత ఎ.ఎస్.ఐ.పరమేశ్వరి గత 5 సంవత్సరాల క్రితం సంయుక్త సేవాసంస్థ సభ్యులుగా చేరి, సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నారని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉన్నా రని తెలిపిన వెంటనే స్పందించి బాధితులకు సహాయం చేయడంలో ముందుంటారని తెలిపారు. గతంలో కూడా వారి తల్లిదండ్రుల పేరుపై ఒక నిరుపేద మహిళకు కుట్టు మిషను ఇచ్చి, స్వయం జీవనోపాధిని కల్పించారని తెలిపారు. నేడు మరో పేద మహిళైన అంకమ్మకు స్వయం ఉపాధి నిమిత్తం దుస్తుల వ్యాపారం పెట్టించినట్లు తెలిపారు. అంకమ్మ భర్త ఇటీవల కేన్సర్ వ్యాధితో మరణించారని, కష్టకాలంలో ఉన్న వారికి జీవనోపాధిని కల్పించి ఆ కుటుంబానికి అండగా నిలిచారన్నారు. అలాగే సంయుక్త సేవాసంస్థ ద్వారా చదువుతున్న పేద విద్యార్థులకు అన్నదానం చేసి పిల్లలతో కలిసి వారు కూడా భోజనం తినడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎ.ఎస్.ఐ. పరమేశ్వరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

'బాంబే బ్లడ్ గ్రూప్' ప్లేట్‌లెట్స్ డొనేట్



ప్రజాశక్తి-కావలి : కొండాపురం మండలం సాయిపేటకు చెందిన వ్యక్తి డెంగీ కారణంగా నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో చేరారు. ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గటంతో శాంపిల్ పరీక్షించగా 10 లక్షల మందిలో ఒకరికి ఉండే బాంబే బ్లడ్ గ్రూప్‌గా నిర్ధారణ అయ్యింది. ఆ పేషెంట్ కుటుంబ సభ్యులు లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్‌ను సంప్రదించారు. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే నవీన్ బొంబాయి బ్లడ్‌గ్రూప్ దాతల సమాచారం కోసం ప్రయత్నించారు. ఇదిచాలా అరుదైన బ్లడ్ గ్రూప్ కావడంతో జిల్లాలో బొంబాయి బ్లడ్‌గ్రూప్ రక్తదాతలు అందుబాటులోకి రాలేదు. హైదరాబాద్‌లోని బొంబాయి బ్లడ్ గ్రూప్‌డోనర్ ప్రణయ్‌కు ఫోన్‌చేసి డెంగీ పేషెంట్‌కు అత్యవసరంగా బొంబాయి బ్లడ్‌గ్రూప్ ప్లేట్‌లెట్స్ కావాలని తెలిపిన వెంటనే ప్రణయ్ స్పందించి, తన విలువైన సమయాన్ని కేటాయించి హైదరాబాద్ నుండి నెల్లూరు వచ్చాడు. నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో అడ్మిటైన వ్యక్తికి ప్లేట్‌లెట్స్ డొనేట్ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్లేట్‌లెట్స్ అరేంజ్ చేసినందుకు తాటికొండ నవీన్‌కు, బాంబే బ్లడ్‌గ్రూప్ దాత ప్రణయ్ తన విలువైన సమయాన్ని వెచ్చించి హైదరాబాద్ నుండి నెల్లూరు వచ్చిన ప్రాణదాత ప్రణయ్‌కు తాటికొండ నవీన్ లైఫ్‌లైన్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రణయ్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రణయ్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

వినియోగదారులకు 'స్మార్ట్' షాక్

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించి విద్యుత్తు సంస్థను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని, ప్రజలు తిరగబడాలం టూ ఆందోళనలు ఒక ప్రక్క చేస్తూ, ఎన్నికల ప్రచార సభల్లో తమకు ఓట్లు వేసి అధికారం కట్టబెట్టితే వైసిపి ప్రభుత్వం వసూళ్లు చేస్తున్న సర్‌ఛార్జీలు, ట్రూఅప్ చార్జీలను నిలిపివేస్తామం టూ ఓటర్లకు హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రభుత్వం సిద్ధపడటాన్ని ప్రజలు వ్యతిరేకిస్తూన్నారు. ప్రజలు, ప్రజా సంఘాలు ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు కలిగే నష్టాన్ని ముందుగానే గుర్తించి ప్రజాపోరాటానికి వామపక్షపార్టీలు సిద్ధం అవుతున్నాయి. జిల్లా వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాతావరణం చల్లబడిపోవడం, మంచు కురుస్తుండంతో ప్రజలు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. జలుబు, జ్వరం, వంటి నొప్పులు తదితర సమస్యలతో చికిత్సల నిమిత్తం ఆసుపత్రులకు పరుగులుతీస్తున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా కార్పొరేషన్‌లో యేళ్ల తరబడి ఒకే విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ కమీషనర్ సూర్యతేజ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. ఆర్ఐలుగా పనిచేస్తున్న 10మంది అధికారులకు స్థానచలనం కలిస్తూ శు క్రవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలను అడ్డుకొనేందుకు, నిలిపివేసేందుకు అధికారులు పెద్దఎత్తున, భారీ స్థాయిలో సిఫార్సులు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నా యి. వీటన్నింటినీ పట్టించుకోకుండా కార్పొరేషన్ ప్రక్షాళన చేసేందుకు కమిషనర్ గట్టి నిర్ణయం తీసుకున్నారని కార్పొరేషన్‌లోని పలువురు ఉద్యోగులు అభిప్రాయం పడుతున్నారు. ఈ బదిలీలు మరిన్ని ఉన్నాయన్న వాదనలు సైతం వినిపిస్తున్నాయి. జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు హాజరు కాకపోవడంపై రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని దొంతాలి ప్రాంతంలో ఇరిగేషన్ సమస్యపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రయత్నం చేయగా ఆశాఖకు చెందిన అధికారులు హాజరు కాలేదని గుర్తించి, జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుంటే ఇరిగేషన్ శాఖ అధికారులు హాజరు కాకుండా అంత బిజి బిజిగా ఉన్నారా.. ప్రజా ప్రతినిధులమైన తాము ఖాళీగా ఉన్నామా.. తాము అంటే అధికారులకు లెక్కలేని తనం అయిపోయిందని, తక్షణమే ఇరిగేషన్ శాఖ వారితో సమావేశం నిర్వహించా లని కలెక్టర్‌ను కోరారు. మెప్మా ప్రాజెక్ట డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాధమ్మను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నగర కమిటీ కలిసి నగర నియోజక వర్గ పరిధిలో పొదుపు మహిళల పలు సమ స్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరిం చాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మూడు లక్షల పైన తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ కావడం లేదని, వడ్డీమాఫీ, రుణమాఫీ సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా బ్యాంక్ లింకేజీ రుణాల సందర్భంలో బలవంతంగా ఇన్సూరెన్స్ వసూలు చేస్తున్నార న్నారు. పొదుపు మహిళలపై అధికారుల దురుసు ప్రవర్తన అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

వీక్షణం

కబడ్డీ క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-కావలి : జిల్లా కబడ్డీ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ బాలుర, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక స్థానిక మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గద్దె వెంకటేశ్వర్లు, సెక్రటరీ వి.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ ఆర్.కృష్ణమూర్తి తెలిపారు. ఎంపికైన జట్లు, ఒంగోలు, సంతనూతలపాడులో జరుగనున్న 71వ సీనియర్ కబడ్డీ స్టేట్ మీట్ టోర్న మెంట్స్‌లో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు ఫోన్ 9440503540, 92989 50860 నెంబర్లను సంప్రదించాలన్నారు.

బహిరంగ ప్రకటన

యిందుమూలముగా యావన్మందికి తెలియజే యునది ఏమనగా నా క్లయింటు అయిన **చెరుకూరి సుదర్శనరావు,** తండ్రి **ఇజ్రాయేలు,** బేతనిపేట, బోగోలు గ్రామం, బిట్రగుంట పోస్టు, బోగోలు మండలము, నెల్లూరు జిల్లా, అను వారు ఇచ్చిన సంజాయిషీ మేరకు తాను **తే09-06-2011**దిన అదే గ్రామమునకు చెందిన **ఆంథోని విన్సెంట్ బాబు,** తండ్రి **ఆంథోని** అను వారి వద్ద రిజిష్టర్ పత్రము ద్వారా ఆస్తిని కొనుగోలు చేసివుండి, సదరు ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంటు తన అక్కగారైన స్వర్గీయ **త్రేసా జేసఫ్ అంథోని** గారి ద్వారా స్వాధీనం అనుభవములో ఉండిన లింక్ డాక్యు మెంటు నా క్లయింట్‌కు ఇచ్చివున్నారు. కాని నా క్లయింట్ సదరు పూర్తి డాక్యుమెంట్లతో తన స్వంత పనిమీద కావలికి **తే04-11-2024**దిన బస్సులో ప్రయా ణిస్తున్న సమయంలో సదరు వీలునామా మిస్ అయినది. కావున సదరు వీలునామా ఆచూకీ గానీ, ఎవరికైనా దొరికినగానీ నా క్లయింట్ అడ్రస్సుకు గాని, ఈ క్రింది కనబరచిన అడ్రస్సుకు గానీ తెచ్చి ఇవ్వగలరు. అట్లు తెచ్చి యిచ్చిన వారికి తగు బహుమానము ఇవ్వబడును.

ఇట్లు
యండ్లూరి సునీల్ కుమార్, M.B.A., LL.B.,
అడ్వకేటు, కావలి.
సెల్: **90301 37893**

In the Court of the 9th Additional District Judge (MACT) at Kovvur, W.G.Dt.,
M.V.O.P. No. 22/2024

Between:
Vatsavaie Kalimata and Others
...Petitioners
AND
K.Elangovan and Others
...Respondents

Notice to 2nd Respondent
2nd Respondent:
ATS Cargo Movers, Owner of Mini Container Lorry bearing number - TN 12 AT 7039, No am Complex, 400/3, Bay Pass, Sennerikuppam, Poonamalee, Chennai-56, Tamilnadu.

In the above matter you are the 1st Respondents and for your appearance the case was posted to **30-12-2024** On that day you can appear on your own or through an Advocate before the Hon'ble Court **at 10.30 A.M.** Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)
KODURI NARASIMHA RAO
Advocate, Kovvur
E.G.Dt., A.P.

యువ ఉత్సవ్ కమిటీతో సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు: యువ ఉత్సవ్ గురించి జరిగిన వర్చువల్ కమిటీ మీటింగ్ లో కలెక్టర్ పాల్గొని జిల్లా అధికారులకు యువ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కి మిల్లెట్స్ , డ్రోన్స్ , ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి సైన్స్ ఎగ్జిబిషన్ ,అధిక సంఖ్యలో యువత పాల్గొనేలా చూడాలన్నారు. సంగీత కళాశాల నుంచి భారతీయ నృత్య కళాకారులు పాల్గొ నేలా , ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి డిపార్ట్మెంట్ లకు అధిక సంఖ్యలో యువత పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మాట్లాడుతున్న అధికారి

ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-కొడవలూరు :యల్లాయపాలెం పంచాయతీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎంపీడీఓ వెంకట సుబ్బారావు ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఆ గ్రామంలోని ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి డాక్టర్ జనార్దన్ రావును అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలకు వచ్చే రోగులకు అన్ని రకాల పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందజేయాల్సిందిగా వైద్యాధికారులను కోరారు. రోగులకు ఇచ్చే మందు లను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అక్కడ ఉన్న వైద్యాధికారులకు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్స్టె న్షన్ ఆఫీసర్ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

'టంగుటూరు'కు కాకాణి నివాళి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని ఈదూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టంగు టూరు పెద్ద శ్రీనివాసులు రెడ్డి అనారోగ్యం కారణంగా ఈ నెల 22వ తేదీన మృతి చెందారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధ న్ రెడ్డి శనివారం శ్రీనివాసులు రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేశా రు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

వలంటీర్లకు ప్రశంసలు

ప్రజాశక్తి-వెంకటాచలం: 2024 నవంబర్ 12 నుంచి 21 వరకు మహారాష్ట్ర జలగోన్ లోని కేబీఎస్ నార్త్ మహారాష్ట్ర విశ్వవిద్యాలయం లో నిర్వహిం చిన జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్)ప్రీ రిపబ్లిక్ డే క్యాంప్‌లో పాల్గొన్న కాంటింగెంట్ లీడర్ టి. భారతి, వలంటీర్లు మిస్టర్ ప్రసాద్ ఎల్. తేజస్వి, ఎన్. రమ్య లకు ఉపకులపతి ఆచార్య ఎస్ విజయ భాస్కర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్యాంప్ ద్వారా వారు క్రమశిక్షణ, సేవా భావం, దేశభక్తి, నాయకత్వ గుణాలను ప్రదర్శించారు. వారి అంకితభావం, టీమ్ వర్క్, సామాజిక సేవా దక్షత ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సహచరుల చేత ప్రేరణ పొందేలా చేసిందని తెలియజేశారు. వలంటీర్ల కృషి వలన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రతిష్ఠ మరింతగా పెరిగిందన్నారు..ఈ 10:రోజుల క్యాంప్ ద్వారా వలంటీర్లు పొందిన శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. 2025 జనవరి 26న జరగబోవు రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపిక అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇంకా గొప్ప ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.

కార్యదర్శులపై సస్పెన్షన్ వేటుతో సరి..!

-నిధులు రికవరీయ్యేదెలా మరి..?

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పంచాయతీ నిధుల దుర్వినియోగమైన ఘటనలో కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. దుర్వినియోగమైన నిధులు రికవరీ చేస్తారా ? లేదా ? అనేది సందిగ్ధంగా మారిన వైనమిది. వివ రాల్లోకి వెళితే...ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం పంచాయతీలో గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో స్థానిక వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధి దాదాపుగా 6 కోట్ల రూపాయల నిధులు అప్పనంగా బొక్కేయడం జరి గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి, అదానీ కృష్ణపట్నం పోర్టు నుంచి పంచాయతీ అభివృద్ధి కోసం విడుదలైన కోట్లాది రూపాయలు దుర్విని యోగం అయిన విషయాన్ని సమాచార హక్కు చట్టం బట్టబయ లు చేసింది. దాంతో కలెక్టర్ ఈ కుంభకో ణంలో బాధ్యులను చేస్తూ ఇద్దరు కార్యదర్శులపై సస్పె న్షన్ వేటు వేశారు. అంతవరకు బాగానే ఉంది. దుర్వినియోగమైన కోట్లాది రూపాయల పంచాయతీ నిధులను ప్రభుత్వం రికవరీ చేస్తుందా ? లేదా కార్య దర్శుల సస్పెన్షన్ తో సరిపెట్టుకుంటుందా? అనే తర్జన భర్జన గ్రామస్తుల్లో జరుగుతోంది. అంతేకాకుండా నాడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కార్యదర్శులపై ఒత్తిడి తెచ్చి పంచాయతీ నిధులు స్వాహా చేసిన వైసీపీ నాయ కుడిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటే మరోకరు అవినీతి అక్రమాలకు పాల్పడేందుకు భయపడ తారన్న అభి ప్రాయాన్ని గ్రామ స్తులు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా వైసీపీ నాయకుని ధనదాహానికి కార్యదర్శులు బలి కావడం విచారకరం.

పుస్తక మిత్ర ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ నిరంతరం నేర్చుకుంటేనే నెగ్గగలరని మండల విద్యాశాఖ అధికారి ఎం.దిలీప్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన "పుస్తక మిత్ర" గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ ఒక గంట పాటు పుస్తక పఠనం చేయడం వలన నిరంతర పరిశీలన, ఏకాగ్రత విషయపరిజ్ఞానం, అలవాడతా యన్నారు. పిల్లల చేత ప్రతిరోజూ తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు నీతి కథలు దేశభక్తి, విలువలు పెంపొందించే పుస్తకా లను చదివించాలన్నారు. పాఠశాలలో పుస్తక మిత్ర గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన ఎన్నారై వాసవి అసోసియేషన్ సభ్యులు, సామాజి కవేత్తలైన గండికోట సుధీర్ కుమార్, మాల్యాద్రిని ప్రత్యేకంగా అభినం దిం చారు.కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు వేదవతి, నిర్మల, వేణు, విజయకుమారి, సిఆర్ఎంటి మాల్యాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇస్కపాలెంలో మొబైల్ హౌస్..!

-ఆకట్టుకుంటున్న కదిలే ఇల్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

చాలామంది అన్ని హంగులతో సొంతింటి కలను నేరవె ర్చుకోవడమే జీవిత లక్ష్యంగా పెట్టుకుంటుంటారు. వ్యయ ప్రయాసలతో కూడుకున్నప్పటికీ ఇంటి నిర్మాణం విష యంలో రాజీపడరు. తక్కువ ఖర్చుతో ఎక్కువ సదుపాయాలతో కదిలే ఇళ్లు అందరినీ ఆకట్టుకొంటున్నాయి. అటువంటి కదిలే ఇల్లు ఒకటి మండలంలోని ఇస్కపాలెం గ్రామానికి శనివారం వచ్చింది. విజయ్ అనే వ్యక్తి హైదరాబాద్ నుంచి ఒక మొబైల్ హౌస్‌ను కొనుగోలు చేసి తెచ్చుకున్నాడు. అయితే కదిలే ఇళ్లు కూడా ఉన్నాయని తెలియని గ్రామస్తులు ఈ మొబైల్ హౌస్ ను చూసేందుకు అత్యంత ఉత్సాహన్ని ప్రదర్శించారు. మూడు కంటైనర్లలో ఈ కదిలే ఇల్లు ఈ గ్రామానికి వచ్చింది. నలుగురు సభ్యులున్న కుటుంబా నికి సరిపోయే అన్ని వసతులు ఈ మొబైల్ ఇంట్లో ఉన్నాయి. ఒ కహాలు, బెడ్రూం, కిచెన్, టాయిలెట్స్‌తో అధునాతన పద్ధతిలో నిర్మించారు. సిమెంట్, ఇనుము ధరలు అ ధికంగా ఉన్న నేపథ్యంలో తక్కువ ఖర్చుతో రెడీమేడ్ ఇళ్లపై ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా ప్ర స్తుత ఆధునిక కాలంలో సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ప్రజలు రెడీమేడ్ ఇళ్లపై ఆసక్తి చూపుతున్నా రు. కదిలే ఈ ఇంటి నిర్మాణం ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది.

కదిలే మొబైల్ ఇల్లు

ప్రియాంక గాంధీ గెలుపుపై సంబరాలు

ప్రజాశక్తి-నెల్లూరు

జార్ఖండ్ అసెంబ్లీ ఎలక్షన్లో వయనాడు ఎంపిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ విజయ దుందుభి మోగించిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ విజయానికి గుర్తుగా స్థానిక ఇందిరాభవన్ లో నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లక్షల పైగా వయనాడు నియోజకవర్గంలో ప్రియాంక గాంధీకి బ్రహ్మరథం పట్టారన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో సంపూర్తిగా కాంగ్రెస్ ఆహ్వానం చారని,మహా రాష్ట్ర ఎన్నికల్లో అనేక అక్రమాలకు బీజేపీ కూటమి పాల్పడిందన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశమంతటా విజయ దుందుభి మోగిస్తుందన్నారు. న్యాయవం తమైన పాలన దేశంలో రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ తోనే సాధ్యమ న్నారు.కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఏటూరి శ్రీనివాసులు రెడ్డి, పిసిసి మెంబర్ బాల సుధాకర్, కే సంజయ్ కుమార్, అల్లాఉద్దీన్, గణేష్, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు జరుపుకుంటున్న నాయకులు

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

పడారుపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ గండికోట సురేంద్రబాబు ఇటీవల మృతి చెందాడు. మృతి చెందిన ఉద్యోగి వైద్య శాఖలో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నప్పటికీ మానవతా దృక్పదంతో ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగావకాశం కల్పించి ఆదుకోవాలని ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు విజ్ఞప్తి చేశారు. శనివారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టరు ఎం.పెంచలయ్యను కలిసిన నాయకులు ఇటీవల మృతి చెందిన గండికోట సురేంద్రబాబు డీఈఓ పడారుపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలియజేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుని భార్యకు తాత్కాలిక ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్లు ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ హంస జిల్లా ట్రెజరర్ మజురుల్లా, మురళి, నాగరాజు, సాయి కార్తీక్, తిరుపతయ్య, కళ్యాణ్,ఉషా, ఆల్ఫ్రెడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

గంధమహోత్సవ ఆహ్వానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన గండువారిపల్లి గ్రామంలో ఆస్థాన ఏ కదరి చమన్ మహబూబియా వారి 14వ గంధ మహోత్సవం మూడ్రోజులపాటు జరుగుతుంది. ఈ గంధ మహోత్సవం శ్రీ మంపకీర్ హకీర్ బీర్ సయ్యద్ మహబూబ్ అలీ బాషా ఆధ్వర్యంలో జరుగును. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గంధ మహోత్స వం మూడ్రోజులపాటు జరుగునని తెలిపారు. ఆది వారం గంధ మహోత్సవం, సోమవారం దీపారాధన, ఆ మరుసటి రోజు తహలీల్ ఫాతిహ జరుగునని తెలిపారు. మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ఈదగాలి గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయ సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇందులో భాగంగా పొలాలను పరిశీలించారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ డిపిఎం మునిరత్నం విచ్చేసి పలు సూచనలు, సలహాలిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చన్నారు. ఒకే పొలంలో ఒకే కాలంలో 5 రకాల పంటలతో 5 రెట్లు ఆదాయం సంపాదించొచ్చని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పీఈ కోటేశ్వరరావు, శంకర్, ఎంటిలు సునీత, సుబ్బయ్య, తదితరులున్నారు.